# తొలి వెలుగు

గురువారం, 23 సెప్టెంబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)

## దిగొచ్చిన ఇంగ్లాండ్



లండన్,తొలివెలుగు:భారత్‌లో కోవిషీల్డ్ వ్యాక్సిన్ తీసుకున్న వారికి ఇంగ్లాండ్‌లో క్వారెంటైన్ తప్పనిసరి చేశారు.దీంతో మీరు నిబంధనలు మార్చకపోతే భవిష్యత్‌లో మా నిర్ణయాలు కూడా కఠినంగా ఉంటాయని భారత్ హెచ్చరించింది. అంతే దెబ్బకు దిగి వచ్చిన యూకే.. ట్రావెల్ పాలసీలో కోవిషీల్డ్ ను చేర్చింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నిప్పుల కొలను..



లా పల్మా,తొలివెలుగు: స్పెయిన్ లాపాల్మా ఐలాండ్‌లో అగ్ని పర్వతం బద్దలైంది.రెండు రోజులుగా భారీ లావా ప్రవాహం పట్టణంలోని వంద ఇండ్లను మింగేసింది.ఓ ఇంటిపై స్విమ్మింగ్ పూల్‌లో లావా అగ్నికణికల బీభత్సం.. ఆ నీరు సెగలు కక్కే వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# భారత్ బంద్

## అఖిలపక్షం సమరశంఖం





- ఈ నెల 27న..విజయవంతం చేయండి
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో..20 పార్టీల పిలుపు
- కేంద్రం,రాష్ట్రం కలిసి జనం నడ్డి విరుస్తున్నాయ్
- పోడు భూముల కోసం పోరాడుదాం
- పేదలను దోచి, సంపన్నులకు..ఇక సాగదు
- డెకాయిట్లంతా టీఆర్ఎస్ లోనే..!
- రేవంత్ ఇంటిపై టీఆర్ఎస్ దాడికి ఖండన

**హైదరాబాద్, తొలివెలుగు:**

వందలాది కార్యకర్తలు, వివిధ పార్టీల జెండాలు.. హోరెత్తే నినాదాలతో ఇందిరాపార్క్ పరిసరాలు దద్దరిల్లాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అఖిల పక్షం కదం తొక్కింది. భారీగా తరలివచ్చిన ఉద్యమకారులతో అఖిలపక్షం మహాధర్నా విజయ వంతమైంది. అటు..కాంగ్రెస్ ఆధ్వర్యంలో 20పార్టీలు కలిసి దేశవ్యాప్తంగా ఈ నెల 27న తలపెట్టిన భారత్ బంద్ ను విజయవంతం చేయాలని అఖిల పక్షం వేదికపై నేతలు పిలుపు నిచ్చారు.కాంగ్రెస్,టీడీపీ,సీపీఎం, సీపీఐ,తెలంగాణ జనసమితి, ఇంటి పార్టీ,వివిధ ప్రజా సంఘాల నేతలు మహాధర్నాకు హాజర య్యారు.పెట్రోల్, డీజిల్‌పై అధిక పన్నులు వేస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నడ్డివిరుస్తున్నాయని అన్ని పార్టీలు ముక్త కంఠంతో విమర్శించాయి.భారత్ బంద్ ను ఉమ్మడిగా విజయ వంతం చేయాలని కోరాయి. సీపీఎం నుండి హాజరైన తమ్మినేని.. భారత్‌బంద్‌తో పాటు పోడు భూముల సమస్యపై పోరా డేందుకు అఖిలపక్షం కదిలి రావాలని కోరారు.ఇందుకు కాంగ్రెస్ నుండి హాజరైన పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మద్దతు పలకటంతో పాటు అక్టోబర్ 5న అశ్వారావు పేట నుండి అదిలాబాద్ వరకు రోడ్డు దిగ్బంధం చేయాలని,తాను భద్రాద్రి వద్ద పాల్గొంటానని తెలిపారు.కరోనా కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే చార్జీలు పెంచుతూ ప్రభుత్వాలు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పట్టాలెట్లా రావో చూస్తా



సీఎం కేసీఆర్ పోడు భూముల పట్టాలపై వ్యవహరిస్తున్నతీరుపై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. తానే స్వయంగా భద్రాద్రిలో బంద్ లో పాల్గొంటానని ప్రకటించారు.ఈ నెల 27న భారత్ బంద్‌కు అంతా సహకరించాలని కోరారు. రైల్వే స్టేషన్‌లో చాయ్ అమ్మాననే మోడీ...ఇప్పుడు రైల్వేలనే అమ్మేస్తున్నాడని రేవంత్ విమర్శించారు. ఇటు..తెలంగాణ ఉద్యమం పేరు చెప్పుకుని బతికే కేసీఆర్‌ను తొక్కేయగల అనుభవం అఖిలపక్ష నేతలకుందని హెచ్చరించారు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆర్టీసీ పై "వేటు" ?

- గాడిన పడకుంటే.. రోడ్డున పడవేస్తారా..?



హైదరాబాద్, తొలివెలుగు: ఎన్నికలగానే దళితబంధు వంటి పథకాల పేరుతో లక్షల కోట్ల తాయిలాలిచ్చే ఏలినవారికి..కొన్ని కోట్ల మంది బడుగు బలహీనవర్గాలను గమ్యస్థానాలకు చేర్చే ఆర్టీసీ అంటే మాత్రం ఎప్పుడూ చిన్నిచూపేనా..? అందుకే మరోసారి ఆర్టీసీపై కత్తిని వేలాడదీశారా..? ఇప్పటికే జీతాలు టైంకు రాక మొర్రో అంటున్న కార్మికుల నెత్తిపై..ప్రైవేటు బండ వేస్తామని హెచ్చరించారా? రాబోయే నాలుగు నెలల్లో ఆర్టీసీ దారిలోకి రాకుంటే, ప్రైవేటు పరం తప్పదని తేల్చి చెప్పినట్టు తెలుస్తోంది. ఆర్టీసీ సమీక్షలోఎండీ సజ్జన్నార్, రవాణా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పవర్‌లోకి వచ్చాక..చెప్తా!



హైదరాబాద్, తొలివెలుగు:తెలంగాణ ప్రభుత్వం,పోలీసుల తీరుపై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ పంపిన టీఆర్ఎస్ గుండాలే తన ఇంటిపై,తన అనుచరులపై దాడి చేశారని ఆరోపించారు.తన ఇంటిపై దాడి చేసిన టీఆర్ఎస్ గూండాలపై కేసులు పెట్టకుండా..తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడమేంటని నిలదీశారు. అక్రమ కేసులు పెట్టి, అర్ధరాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులతో భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు.కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌కు కూడా తరలించకుండా అటు ఇటు తిప్పుతునట్టు సమాచారం ఉందని చెప్పారు.తన ఇంటి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కొండా దారెటు?

హైదరాబాద్, తొలివెలుగు: మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దారెటు? రాజకీయవర్గాల్లో ఇదే హాట్ టాపిక్.ఆయన కొంత కాలంగా ఇటు రేవంత్ రెడ్డి టీంతో,అటు బండి సంజయ్ టీంతో సఖ్యతగా ఉంటూ వస్తున్నారు. పీసీసీ చీఫ్ రేవంత్, కేటీఆర్ తో పాటు కొండాకు కూడా వైట్ ఛాలెంజ్ విసిరారు.కాంగ్రెస్ తో నాకేం పని అన్నట్లుగా వ్యవహరించకుండా కొండా ఛాలెంజ్ కు ఓకే చెప్పి గన్ పార్క్ వద్ద రేవంత్ జతకట్టారు. రేవంత్ ను పక్కనపెట్టుకొని బండి సంజయ్‌ను వైట్ ఛాలెంజ్ తీసుకోమని కోరారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## తొలివెలుగు ఎఫెక్ట్..

### ఆ కుటుంబానికి ఇల్లు!

### దళితబంధు సరే..ఈ దరిద్రమేంటి?



- నిలువనీడ లేక..మరుగుదొడ్డిలో
- పాలమూరు జిల్లాలో దీనావస్థ
- ఆత్మగౌరవం కాపాడటం ఇదేనా సారూ?
- డబుల్ బెడ్ రూం ఇచ్చేదెన్నడు..?
- ఇక్కడ ఎన్నిక లేనందుకే ఇంత లేటా?

**జడ్చర్ల, తొలివెలుగు:**

తొలివెలుగు కథనం..మరో కుటుంబంలో వెలుగు నింపింది. మహబూబ్ నగర్ జిల్లా తిరుమలగిరిలో నిలువ నీడలేక మరుగుదొడ్డినే నివాసంగా మార్చుకుని,నిరుపేద కుటుంబం పడుతున్నకష్టాలపై తొలివెలుగు రాసిన కథనానికి తక్షణ స్పందన వచ్చింది."దళిత బంధు సరే.. ఈ దరిద్రమేంటి?" శీర్షికన ఈ నెల 16 నుంచి ఆ కుటుంబం పడుతున్న కష్టం గురించి తొలి వెలుగు కథనాలు ప్రచురించింది/ ఛానల్‌లో ప్రసారం చేసింది. ఆయా కథనాలపై

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కదంతొక్కిన రైతన్న

- జహీరాబాద్ బంద్



జహీరాబాద్, తొలివెలుగు: జహీరాబాద్‌లోని ట్రైడెంట్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై చెరుకు రైతులు తిరగబడ్డారు.చెరుకును కొనుగోలు చేసి,డబ్బులను సకాలంలో చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారంటూ కన్నెర్ర చేశారు.లేటుగా ఇచ్చిన డబ్బు..అప్పులకు వడ్డీ కట్టడానికే సరిపోతోందంటూ నిరసనకు దిగారు.చెరుకు రైతులంతా కలిసి జహీరాబాద్‌బంద్‌కు పిలుపునివ్వగా..వేలాది రైతులు కదలివచ్చారు.

## తారల చాప్టర్ క్లోజ్..తర్వాత?

హైదరాబాద్, తొలివెలుగు: ఈడి కార్యాలయంలో నటుడు తరుణ్ విచారణ ముగిసింది. 8 గంటల పాటు తరుణ్ ను ఈడీ అధికారులు విచారించారు.కాగా ఈరోజు తో సినీతారల విచారణ ముగిసింది.ఇక విచారణలో తన బ్యాంక్ ఖాతాల వివరాలు,స్టేట్ మెంట్ లతో మొత్తం12మంది సినీసెలబ్రిటీలను ఈడీ అధికారులు విచారించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నష్టపోయిన వారికే.. కష్టాలా?





- ఇప్పటికీ జైల్లోనే భైంసా బాధితులు
- అకారణంగా ఏడునెలలుగా జైల్లో..!
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం
- నష్టపోయినవారినే శిక్షిస్తారా: బండి
- యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా..
- రెండు వేల మహిళా కార్యకర్తలు

**కామారెడ్డి, తొలివెలుగు:**

ఎంఐఎంతో జతకట్టిన కేసీఆర్ తెలంగాణలో హిందువులకు అన్యాయం చేస్తున్నాడంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మండిపడ్డారు. ఆనాడు భైంసా అల్లర్లలో ఎవరైతే బాధితులుగా మిగిలారో..నేటికీ వాళ్ల కుటుంబాలనే కష్టపెడుతున్నారని, కొందరైతే వివిధ కేసుల్లో ఏడు నెలలుగా జైళ్లలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు బండి. మరోవైపు..ఊరూరా ప్రజా సమస్య

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఉద్యమించిన గొంతు..

### ఆశచచ్చి ఉరేసుకుంది

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఈ ఏడాదంతా బాదుడేనా?

హైదరాబాద్, తొలివెలుగు: ఓవైపు పెరుగుతున్న అప్పుల భారం..మరోవైపు సంక్షేమ పథకాల కోసం నిధుల కటకట.. ఇంకేముంది చార్జీలన్నీ బాదేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే రిజిస్ట్రేషన్ ఫీజులు, భూముల విలువ పెంచేసి భారీగా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

తొలి వెలుగు www.tolivelugu.com



## బిట్ కాయిన్ పేరుతో..!

హైదరాబాద్, తొలివెలుగు: సైబర్ కేటుగాళ్లు రకరకాలుగా కొత్త తరహా మోసాలు చేస్తున్నారు.వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి మరీ మోసాలకు పాల్పడుతున్నారు.బిట్ కాయిన్ -ఎం8 హాపేరుతో గ్రూప్ క్రియేట్ చేసి చాంద్రాయణగుట్టకి చెందిన షేక్ హాఁనసీబుద్దీన్ ఫోన్ నెంబర్ ను అందులో యాడ్ చేశారు.బిట్ కాయిన్ వ్యాపారంపై ట్రైనింగ్ ఇస్తున్నట్టు...మభ్యపెట్టి హాఅతడి నుండి పలు విడతలుగా హామొత్తం 14 లక్షలకు పైగా కాజేశారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## క్లోనింగ్..జేబు క్లీనింగ్

హైదరాబాద్, తొలివెలుగు: హైదరాబాద్ పంజాగుట్ట కు చెందిన బిజినెస్ ఉమెన్ రేఖకు చెందిన అమెరికన్ ఎక్స్ ప్రెస్ రెండు క్రెడిట్ కార్డుల నుండి ఆమెకు తెలియకుండానే హారూ.5.70 లక్షలు కాజేశారు కేటుగాళ్ళు.దీనితో ఆమె సిటీ సైబర్ క్రైమ్స్‌లో ఫిర్యాదు చేశారు. కాగా క్లోనింగ్ ద్వారా కేటుగాళ్లు నకిలీ కార్డులు సృష్టించి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## వీడేం తండ్రి?

సంగారెడ్డి, తొలివెలుగు: అన్నం తినడం లేదని కన్నకూతురుని చితకబాదాడు ఓ కసాయి తండ్రి.ఆ చిన్నారి ఏడుపు విన్న చుట్టు పక్కల వారు ఆ సీన్ అంతా వీడియో తీశారు. అది కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అయింది.దీంతో తండ్రి నాగరాజు ను పోలీసులు అరెస్ట్ చేశారు.నాగరాజుపై సుమోటోగా కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ధరణి ఉన్నోళ్ల కోసమే..!

హైదరాబాద్, తొలివెలుగు:తెలంగాణలో ప్రభుత్వమే ఇసుక దందాలు,భూ దందాలు చేస్తుందనీ.. సర్కార్ తీసుకొచ్చిన ధరణి సంపన్నులకే ఉపయోగపడేలా ఉందని ప్రొ.కోదండరాం అభిప్రాయ పడ్డారు. అఖిలపక్షం ఆద్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద ఏర్పాటు చేసిన మహాధర్నాలో కోదండరాం పాల్గొన్నారు. కరోనా కారణంగా ఎంతో మంది జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయని,వారిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఉందని కోదండరాం కోరారు. ఈ మహాధర్నాలో కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, సీపీఐ సహా ఇతర ప్రజా సంఘాలు పాల్గొన్నాయి.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## టీటీడీ జీవోపై..హైకోర్టు..!

అమరావతి, తొలివెలుగు:తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో ప్రత్యేక ఆహ్వానితుల కోసం జారీ చేసిన జీవోను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఈ ఆహ్వానితుల జాబితా తయారు చేశారని,ఆ జీవోను కొట్టివేయాలని పిటిషనర్ కోర్టును కోరగా, పిటిషనర్ వాదనతో కోర్టు ఏకీభవించింది.ఇటీవల తిరుమల తిరుపతి బోర్డుకు 24మందితో పాలకమండలిని ప్రభుత్వం నియమించింది. ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డి, బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సుధాకర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.అయితే,గతంలో ఎప్పుడూ లేనంతగా 50మందిని ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వం నియమించింది. ఇప్పుడు ఆ జీవోను కోర్టు సస్పెండ్ చేసింది.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ఇండియా ది గ్రేట్




జెనీవా,తొలివెలుగు: ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆద్వర్యంలో పేద, మధ్య తరహా ఆదాయ దేశాలకు కరోనా వ్యాక్సిన్ పంపిణీ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం కోవాక్స్. ఈ కోవాక్స్ లో ఇండియా ఎంతో కీలకం. ఇండియాలో తయారైన కరోనా వ్యాక్సిన్లను డబ్ల్యూ హెచ్వో కు కొంత మేర ఇవ్వాల్సి ఉంటుంది.కానీ, భారత్ లో కరోనా సెకండ్ ప్రభావంతో కేంద్రం వ్యాక్సిన్ ఎగుమతులపై నిషేధం విధించింది. ఒక్క డోసు కూడా ఎగుమతి చేయలేదు. అలాంటిది ఇటీవల ఇండియాలో వ్యాక్సినేషన్ స్పీడప్ కావటంతో పాటు కంపెనీలు ఉత్పత్తిని కూడా పెంచేశాయి.అక్టోబర్ నెలలో ఒక్క కోవిషీల్డ్ వ్యాక్సిన్లే 22కోట్ల డోసులు అందుబాటులోకి రానున్నాయి. వీటితో పాటు కోవాగ్జిన్ ఉత్పత్తి కూడా భారీగా పెరిగింది. దీంతో కోవాక్స్ ఒప్పందంలో భాగంగా వ్యాక్సిన్ల ఉత్పత్తిని అక్టోబర్ నుండి తిరిగి మొదలుపెడతామని కేంద్రం ప్రకటించింది.దీనిపై స్పందించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్...ధన్యవాదాలు తెలిపారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## బొక్కేస్తున్నారు..

అమరావతి, తొలివెలుగు:ఏపీలో మరో స్కామ్ బయటపడింది. ఇప్పటికే ఫేక్ చలాన్ కుంభకోణం బయటకు రాగా..ఇప్పుడు పేదలకు సహాయం చేసే నిధి.. సీఎంఆర్ఎఫ్ లోనూ దొంగలు పడ్డారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలో.. ఫేక్ చలాన్ల కుంభకోణం బయటకు వచ్చింది.దాదాపు 13కోట్ల రూపాయలను కాజేసినట్లు తేలగా ఎంక్వైరీలో ఇప్పటి వరకు 6కోట్లు రికవరీ చేశారు. ఇప్పుడు సీఎంఆర్ఎఫ్‌లో భారీ కుంభకోణం జరిగినట్లు ప్రభుత్వానికి సమాచారం అందింది.సీఎంవోలో ఉండే కొందరు అధికారులతో కలిసి సీఎంఆర్ఎఫ్ లో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు దొంగ బిల్లులు పెట్టి భారీగా అక్రమాలు చేసినట్లు తెలుస్తోంది.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# అంతా వాయిదా..!

## సారూ.. మీతో ఏంటి ఫాయిదా?







హైదరాబాద్, తొలివెలుగు:

మాట తప్పితే తల నరుక్కుంటా.. ఇదీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫేమస్ డైలాగ్.ఏడేళ్లుగా అనేక విషయాల్లో పదే పదే మాట తప్పారు.కానీ..తల మాత్రం ఎప్పుడూ నరుక్కోలేదు.ఆవేశంలో ఆ మాట అని ఉంటారు కాబట్టి ఎవరూ ఆడిమాండ్ కూడా చేయలేదు.అయితేఇప్పటిదాకాఎన్నికల్లో ఇచ్చిన హామీల వరకే ఆ మాట తప్పడం పరిమితమవుతూ వచ్చింది కానీ..ఇప్పుడు ఆ మాట తప్పే అలవాటు కేసీఆర్‌కు మరింత శృతి మించుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ముఖ్యమంత్రి పదవి విషయంలోనే కాదు..తానే సీఎం అయ్యాక కూడా అదే పనిగా మాట తప్పుతూనే ఉన్నారని అనేక వర్గాలు కేసీఆర్‌పై మండిపడుతున్నాయి.నెలకో హామీ ఇవ్వడం..మరో నెలకల్లా దాన్ని మర్చిపోవడం ఆయనకు పరిపాటిగా మారిపోయిందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. జాబ్ నోటిఫికేషన్లు వాయిదా..సర్కార్ ఉద్యోగులజీతాలువాయిదా..ఆసరా సాయం వాయిదా.. కొత్త పెన్షన్లు వాయిదా.. రుణమాఫీ వాయిదా..బిల్లులు చెల్లింపు వాయిదా...ఇవీ దిగ్రేట్

- ధనిక తెలంగాణలో అన్నీ వాయిదాలే!
- రుణమాఫీ..కొత్త పెన్షన్లు,ఆసరా సాయం
- జాబ్ నోటిఫికేషన్లు,ఉద్యోగుల జీతాలు..
- బిల్లుల చెల్లింపులు..ఇలా అన్నీ వాయిదా!
- మరి ధనమేలేకుంటే..దళిత బంధు ఎలా?



పూర్తి కథనం.. https://tolivelugu.com/

## సమస్య చెప్తే..ఎగిరెగిరి తన్నిండు

### టీఆర్ఎస్ సర్పంచ్ కొలెస్ట్రాల్



వికారాబాద్, తొలివెలుగు: సమస్యలపై ప్రశ్నిస్తే..అధికార పార్టీ నేతలు తట్టుకోలేక పోతున్నారు.మాటలతో సమాధానం చెప్ప కుండా.. దాడులతో సమాధానంఇస్తున్నారు.మంత్రి స్థాయి నుంచి.. గ్రామ సర్పంచ్ వరకూ అందరూ అదే బాట పడుతున్నారు. తాజాగా వికారాబాద్ జిల్లా మార్పల్లి మండలం దామస్తాపూర్ సర్పంచ్ కూడా అలాగే బరితెగించాడు. గ్రామంలోని సమస్యలపైన ప్రశ్నించడాన్ని తట్టుకోలేని సర్పంచ్ జైపాల్ రెడ్డి.. పిట్టల శ్రీనివాస్ అనే వ్యక్తిపై దాడికి దిగాడు.పిడిగుద్దులు కురిపిస్తూ..గాల్లోకి ఎగిరెగిరి తన్నాడు. నీటి సమస్య, డ్రైనేజి సమస్యలను పరిష్కరించ మని కోరడమే బాధితుడి పాపమైంది.సమస్యలు తీర్చమని అడిగినందుకే ఇంతలా రెచ్చిపోతే..ఇక అక్రమాల,అవినీతి గురించి ప్రశ్నిస్తే చంపేస్తారేమోనని పిట్టల శ్రీనివాస్ వాపోయాడు. సర్పంచ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపాడు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ఒక్కడున్నాడు

- నలుగురు సీఎంలు మారినా



అహ్మదాబాద్, తొలివెలుగు: గుజరాత్ సీఎంలుగా మోడీ, ఆనందిబెన్ పటేల్,విజయ్ రూపానీతో పాటు కొత్తగా సీఎం అయిన భూపేంద్ర పటేల్ వద్ద కూడా ఆయనే ప్రత్యేక అధికారి. గుజరాత్ బీజేపీకి ఎంతో సుపరిచితుడైన ఆ అధికారి పూర్తి పేరు కునియిల్ కైలాశ నాథన్.. అంతా కేకే అని పిలుస్తారు. ప్రధాని నరేంద్రమోడీ ఎంతగానే నమ్మే అధికారి ఈయనే. గుజరాత్‌లో మోడీకి ఈయనే కళ్లు,చెవులు అనేవారు.1979బ్యాచ్‌కు చెందిన ఈయన 2013లోనే రిటైర్ అయినా ఇప్పటికీ తన పదవీకాలాన్ని పొడిగిస్తున్నారు. 2006 నుండి తను సీఎంవోలోనే పనిచేస్తున్నారు. అయితే 2014లో మోడీ ప్రధాని అయ్యాక తనకు ఎంతో నమ్మకమైన ఐఏఎస్ లు ఏ.కె శర్మ, హస్ముఖ్ అధియా, ముర్ము, సంజయ్ భవసర్,

# మద్యం.. మరో నెల గడువు!

హైదరాబాద్, తొలివెలుగు:

తెలంగాణలో మద్యం షాపుల యాజమాన్యాలకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. 2019-21 సంవత్సరాలకు గాను అమల్లో ఉన్న మద్యం షాపుల లైసెన్సుల ను పొడిగించాలని, కరోనా కారణంగా దాదాపు 45రోజుల పాటు షాపులు మూసే ఉన్నాయని, తమను ఆదుకోవాలని మద్యం షాపుల ఓనర్లు చేసిన వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న మద్యం షాపుల లైసెన్సు గడువును మరో నెల రోజులు పొడిగించింది.ఆ తర్వాత కొత్త లైసెన్సులకు వెళ్లబోతున్నట్లు అబ్కారీ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సెప్టెంబర్ నెలాఖరుతో ముగుస్తున్న లైసెన్సు గడువు అక్టోబర్ చివరి వరకు పెరిగింది.నవంబర్ నుండి కొత్త లైసెన్సుల జారీ కోసం ప్రక్రియను త్వరలో ప్రారంభించబోతున్నారు. ఈ సారి కొత్త లైసెన్సులకు భారీగా స్పందన ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ●



# కేసీఆర్ సర్కార్‌కు.. హైకోర్ట్ డెడ్ లైన్









హైదరాబాద్, తొలివెలుగు:

రాష్ట్రంలో కరోనా వ్యాక్సినేషన్ పై హైకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల్లో రాష్ట్రంలో వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని,2 నెలల్లో అన్ని విద్యా సంస్థల్లో సిబ్బందికి వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని ఆదేశించింది. రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై హైకోర్టు విచారణ చేపట్టిన కోర్టు ప్రభుత్వానికి సూచనలు చేసింది. 10శాతమే ఆర్టీపీసీఆర్ జరుగుతున్నాయన్న హైకోర్టు,ఆర్టీపీసీఆర్ టెస్టుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వానికి సూచించింది.కలర్ కోడెడ్ గ్రేడెడ్ రెస్పాన్స్ కార్యచరణ ప్రణాళికలో జాప్యంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. రెండు సార్లు ఆదేశించినప్పటికీ ఎందుకు సమర్పించలేదని డీహెచ్‌ను హైకోర్టు ప్రశ్నించగా... సీసీజీఆర్ఏపై ప్రభుత్వం ఉన్నతస్థాయిలో విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని తెలిపారు. దీంతో మీరు

- 3 నెలల్లో వ్యాక్సినేషన్ పూర్తి కావాల్సిందే
- ఆర్టీపీసీఆర్ టెస్టులు పెంచండి
- కోర్టు మాట వినరా..డీహెచ్ పై ఆగ్రహం
- ఆదేశాలు అమలు చేయకుంటే తీవ్ర పరిణామాలు!

పూర్తి కథనం.. https://tolivelugu.com/